# మెరుపు

**బలివాడ కాంతారావు**

గౌరేఘ సడన్‌గా చచ్చిపోయినప్పుడు, ఆ దావుకి నింద కొత్తగా కాపరానికి వచ్చిన కోడలు కన్నమ్మ మీద పడేసారు. ఇంకా కన్నీరు యేదోసమయంలో కార్చుతూనే వుంది గున్నమ్మ "ఈ కోడలు రూపుచూసి గోతిలోపడిపోయాం. పుస్తెపడ్డ వరకూ ఒకమాట. పుస్తెపడ్డాక బిగిసిపోయారు. ఆ విచారమేకదా చెట్టంతమనిషిని కుంగదీసింది" అమ్మ మాటలు విన్న పెద్ద కొడుకు తలఊపి యేకీభవిస్తే చిన్న కొడుకు "మనకున్నది చాలదా?" అన్నాడు. దానికి తల్లి విసవిసలాడుతూ "ఛీ" అని పుచ్చుకుంటే కదా తరతరాలు అనుభవిస్తారు"

పెద్దకొడుకు విజయ ఊర్లో యెదుటివాళ్ళ తప్పుల్లోతల దూర్చి, తగవులు పరిష్కరించే పెద్దగా చెలామణీ అయిపోతున్నాడు. వంశమర్యాద అన్న తపనలో తమ్ముడు విజయని భీమబలుడ్ని చేసాడు. కొండరాళ్ళనే యెత్తేసి చుట్టుపట్ల వస్తాదని విజయ మంచి పేరు తెచ్చుకున్నాడు. ఈ సాహస ప్రదర్శనలో ఒకసారి విజయ యెడమ చెయ్యి విరిగింది. తమ్ముడు వేగిరం తేరుకోవాలని ఆతృతతో వాడికి కోడి మాంసంతోపాటు ఒక బ్రాందీ సీసాను జయ అందిచ్చాడు. ఈ రెండూ కలిస్తే విరిగిన యెముకలు వేగిరంగా అతికి, కరిగిన కండలు పెరిగిపోతాయని ఆశతో చేస్తే, పరిస్థితి యెంతవరకూ విషమించిందంటే, రోజుకు కనీసం రెండు సీసాలైనా వుంటేగాని వీలులేని పరిస్థితి వచ్చింది. విజయ చేతికి డబ్బులివ్వకండా చేస్తే, ఊరి బయట యీతచెట్లపై రాత్రుళ్ళు యెక్కి యీత కల్లు తాగేసేవాడు. ఆ తగువులతో జయ తల పగిలిపోయింది. చివరకు విసిగి తల్లితో ఆస్తి పంచమని బలవంతం చేసాడు. నా తనువుండగా అంత పని జరగదనేసింది గున్నమ్మ. ఇంట్లో ఘర్షణ వీధిలోకి వెళ్ళింది. కన్నోరి ఆస్తితేని పెళ్ళాం, ముఖానికి పసుపు రాసి మెరుగుపెట్టిన బంగారంలా మెరిసిపోతున్నా పెళ్ళాం ఆనవాలు కనిపించలేదు. వేరేరానన్నాడని రాత్రిమీద పెళ్ళాం చెవులు తడిమి దుద్దులను తీసుకపోయాడు.

ఇంటిమీదకు అప్పుల వాళ్ళురాగా, పేరుతో పరపతి పోగా, యిదివరకు బలంతో పులిలా వున్న తమ్ముడు పిల్లిగా మారిపోగా జయ చెప్పకా చెయ్యకా అర్ధరాత్రి మీద అదృశ్యమయ్యాడు. వాడికి ఈ నాటకాల్లో వేషాలెయ్యడం "పద్యాలు కమ్మగా పాడడం అలవాటేకదా! ఈ నాటకాలాడి వస్తాడని చూస్తే వారమైనా రాలేదు. సాధువుల్లో కలిసిపోయాడన్న వార్త ఒకడు మోసుకొచ్చాడు. విన్న వెంటనే గున్నమ్మ గగ్గోలు "ఏమూర్తాన అడుగుపెట్టిందో? కని...కని.. మొగుడ్నే దేశాలు పట్టించేసింది"

అంత కటువుగా అరచినా కోడలు కన్నోరింటికి మకాంమార్చలేదు, ఇంత హడావుడి చేసిన అత్తగారు యేదీ మూటకట్టుకోకండానే పోయింది.

ఇప్పుడుయింట్లో యిద్దరే తాగుబోతు మరిది. తను. ఏ టైముకొచ్చేవాడో యేమో వీధిలో పడుకునేవాడు. ఆవిడ కన్నారింటికి వెళ్ళిపోతాననలేదు. వీడు వెళ్ళమనలేదు.

"పెళ్ళిచేసుకో, ఏ మనిషిలో యే దేవత దాగుందో చెప్పలేంకదా!"

ఒకసారి వదిన అంటే నాకు పిల్లనెవరిస్తారన్నట్లు ఆ మంచి మాటతో పాటు ఊర్లో చెడ్డ మాటలూ విన్నాడు.

"ఇద్దరూ వయసులో_ఒక యింటిలో! అగ్గిలక్కా వొకచోట. అందులో తాగుబోతు– యేంచేస్తే దిక్కెవరు?"

ఇవి తినడానికీ అనడానికీ హద్దులుంటాయని మరిచిపో. యేవాళ్ళ మాటలని అనుకున్నా, మనసులో మధనంతో ఆలోచించ యీ బురదనించి యెలా బయటపడాలని ప్రయత్నం చేస్తున్నాడు.

ఇక మిగిలిందేమీలేదు. అప్పులిచ్చేవాళ్ళు లేరు. జయ తిరిగి వస్తాడని వాళ్ళనమ్మకం. ఇదివరకు నానూగు మీసాలప్పుడు సాధువులతో తిరిగి మళ్ళీ రాలేదా? అందుకే సగం ఆస్తికి తగ్గ విలువకే అప్పులు పుట్టాయి. ఇక మిగిలింది యేదీ పంటని యిసుకదిబ్బ. మూడు ఎకరాలైనా సీటివసర్లు లేకపోవటంతో దిబ్బగా దిబ్బలానే వుండిపోయింది. ఈశాన్యమూలలో యిదివరకు జయవేసిన పాక యింకా అక్కడే వుంది. ఊళ్ళో తాగకండా ఏ బుద్ధి దొరికినాయీ పాకలో తాగడం అలవాటైపోయింది.

వర్షం... వర్షం. చుట్టుపట్లపచ్చదనాన్ని మొలిపించింది గానీ ఈ దిబ్బమీద యింత వర్షం నీరూ యింకిపోయింది. సాయంత్రం ఉరుములు మెరుపులతో ఆకాశం దద్దరిల్లిపోతోంది. వర్షపు జల్లుల మధ్య విరామసమయంలో విజయ దిబ్బమీద పాకలోనికి చేరుకున్నాడు. బుడ్డి విప్పబోతూ కాళ్ళకు చిన్న మూట తగిలితే చప్పునపట్టుకున్నాడు. తెల్లని గుడ్డతో కట్టిన చిన్నమూట. మూట విప్పితే అందులో ఒక గొలుసు-పెద్దదే, ఒక దండ కడియం. దండకడియం చూసాక గొలుసు కూడా బంగారం గొలుసనే నిర్ధారించుకున్నాడు. ఇక్కడికెలా వచ్చిందని యిటూ అటూచూస్తుంటే ఒక ఆడమనిషి, తలమీద ఒక పెట్టె, వెంట ఒక పదేళ్ళ పిల్ల, ఒక మగాడు. ఏదో వెతుక్కుంటూవస్తున్నారు.

"ఏది పోయింది – యెతుకుతున్నారు!" పాకనించే అరిచాడు విజయ్, ముందుకు గబగబావస్తూ.

"కొంగులో మూట జారిపోయిందిబాబూ" అంది ఆడమనిషి.

"మూటలో యేముంది?"

"బంగారం.. బాబో.. బంగారం. నా మల్లికార్జునసామీ నేనేం నేరం చేసాను బాబో...."

"వర్షానికి యీ పాకలో తలదాచుకున్నారా?"

"అవునుబాబో"

"ఇదిగో... ఇద.... తీసుకో ఇక్కడ నాకు దొరికింది"

ఆమె గబగబ పాకలోకి వచ్చింది. మళ్ళీ వర్షపు జల్లు కొడ్తోంది. మూట అందుకుని అక్కడే తలమీద నున్న పెట్టె దించింది. ఆమె బుత్తంతా జడల్లివున్నాయ్. ఆ పెట్టె



నటి గ్రీర్ గార్సన్‌ని ఆమె వయసెంతో చెప్పమని ఓ పత్రికా విలేఖరి వేధించడం ప్రారంభించేసరికి ఆమెకు చిరాకు పుట్టుకొచ్చింది.

"నాకూ చెప్పాలనే ఉందయ్యా ! కానీ ఎలా కుదురుతుంది చెప్పు ! వయస్సు ఎప్పటికప్పుడు మారిపోతుంది ! అలా ఓ చోట నిలబడి ఉండదు కదా..."

విప్పింది. అందులో ధగధగ మెరిసిపోతున్న మల్లికార్జునస్వామి విగ్రహం. నెమిలికన్నుల చీపురు చేతపట్టుకుని ఆలాపించింది. దేముడు వున్నాడన్నాడు ఆమె భర్త.

"నాయనా! పరులసొత్తు ఆశించని మనిషి మెసలిన చోటుదాయిది. ఇక్కడ పచ్చదనం వున్నాదిరా"

"మా అన్నయ్య మొక్క లేసి నా యీదిబ్బమీద బతకలేదు" అన్నాడు విజయ చేతులు జోడించి.

పచ్చదనానికి మూలం నీరు. ఇక్కడ యిదిగో- ఈ యీశాన్య మూల-మల్లికార్జున స్వామి వెలిసాడు. తవ్వరానుయ్యి నీటితో పచ్చదనం. పచ్చదనంతో పచ్చనౌతావు. అప్పులు తీరుస్తావు"

● కుటుంబం వెళ్ళిపోయినా ఆ చోటు పవిత్రమైనదిగా యెంచాడు. సీసాను దూరంగా విసిరేసి ఆచోట సాష్టాంగపడ్డాడు. ఇదేదో తనబతుకులో మలుపు అనుకున్నాడు.

నుయ్యి తవ్వించాడు. నీరు పుష్కలంగా పడింది. భూమి సత్తువచేసి ఈ దిబ్బలో అరటి, పనస, మామిడి, కొబ్బరి చెట్లు నాటాడు. అల్లం పండించాడు. ఈ తోటకు "మల్లికార్జునతోట" అనిపేరు పెట్టాడు! తిండికే యింటికి వెళ్లేవాడు. మిగతాకాలం యీతోటలో వుండి సేవ చేసాడు. కష్టం ఫలించింది. ఈ పచ్చదనం మనసులో తృప్తి ఆనందం యిచ్చాయి. అప్పులు తీర్చాడు. తనకు పిల్లనిస్తామని ముందుకొస్తున్నారు. అలాటంప్పుడు వూర్లో మళ్ళీ గుసగుసలు. "పెళ్ళికి ఒప్పుకోడు-ఆతోటకి ముడివేస్తాడా? ఏ కర్రలో యే అగ్గివుందో?"

మళ్ళా యీచిచ్చు రేగింది? జారినవాడు లోకమంతా జారిపోతుందనుకుంటే యింక లోకం చెయ్యి అందిచ్చినా అందుకోలేడే! ఏమిటో- యిలా జారి యిల్లు వదిలినవాడు పౌరుగూరి మామిడితోటలో వున్నాడని విని విజయ వెళ్ళాడు. చెట్టుచాటునించి చూసాడా సాధువు గంజాయి పీలుస్తున్నాడు. తరవాత గెంతుతున్నాడు. ఆ తరువాత ఒక పాకలో దూరాడు. కాస్సేపటికి ఆ పాకనించి ఒక భామ బయట కొచ్చింది. ఆమె చెవిలో దుద్దులు-అవి వదినగారి దుద్దులే! "ఛీ" అని యింటికి వచ్చాడు.

రెండు రోజుల్లో వూర్లో వాళ్లే యిద్దరూ ఒక వార్త తీసుకవచ్చారు.

"మీయన్న పౌరుగూరి మామిడి తోటలో మకాం వేసాడు కదా? వెళ్ళి పిల్చుకురావా?"

విజయ జవాబుచెప్పలేదు.

"నీ నించేకదా యిల్లు వదలి వెళ్లాడు. క్షమాపణ చెప్పుకుని యింటికి తీసుకరావా?" అని రెట్టించాడొకడు.

అప్పటికీ విజయ మౌనం దాల్చాడు.

"ఏటి? ఆస్తి అడుగుతాడనా? ఆలిని అనుమానిస్తాడనా? ఎన్నాళ్ళు పిలవకండా వుంటావ్?" రెండోవాడు గొణిగాడు.

"ఎలాగెల్లాడో అలాగేరానీ...." అన్నాడు విజయ వాళ్ళని వదిలించుకోడానికి.

ఈ వార్త జయను చేరింది. ఆ వారం రోజుల్లో ఒక సాయంత్రం పెరటి త్రోవ గుండా యెవరికీకనపడకండా చిరుచీకటిలో యింట్లో కాలు పెట్టాడు. కాషాయ వస్త్రాలు లేవు. జుత్తుదగ్గరగా కత్తిరించుకున్నాడు. కళ్ళు కారంజల్లుకుని మండించుకున్నట్లు యెర్రబడివున్నాయ్. తీవ్రమైన దృష్టులతో ఒంటరిగా నున్న పెళ్ళంవేపుచూసి.

"మళ్ళారాననుకున్నావా? అంత గాబరా పడిపోతున్నావ్"

"వచ్చారు. అంతే చాలు" అంది తడబడుతూ.

"ఏల వచ్చినావని అడగవేం?"

కన్నమ్మ గాబరాగాచూసింది. మనిషి వీరావేశంతో వున్నట్లు కనిపించాడు.

"అలాగ గాబరాపడకు. నేనడిగిన దానికి సమాధానంచెప్పు"

"ముందు నన్నడగనీ ... చెప్పకండా వెళ్ళిందినువ్వు"

ఈ మాటలు పట్టించుకోకండా "చెప్పు. నేను లేనప్పుడు కన్నారింటికెందు కెల్లిపోలేదు?"

"చెప్పు.. నా దుద్దులెవరికిచ్చావో చెప్పు" కన్నమ్మ యెదురు ప్రశ్నవేసింది.

"ఇంతధైర్యం వచ్చిందీ.."

"ఏ దేశాలెల్లావో..?"

"కాశీ, ప్రయాగ, హరిద్వారం, రుషీకేష్.. గంగలో మునిగి"

"ఏగంగలోమునక్కండానే నీతమ్ముడు"

"నీకోగతి చూపించాడా?"

"మొగుడైతే అయ్యావుగానీ - తిన్ననైన మాటఆడు"

"నా అనుమానం నిజం అయినాది"

"ఏటిరా అన్నా నిజం...." వెనుకనించి అప్పుడే యింట్లో అడుగు పెట్టిన విజయ ప్రశ్నించాడు.

"ఎవరికి యెవరి మీద మోజో తేలిపోయిందికదా!"

"ఎవరికళ్ళు మూసినా నా మల్లికార్జున స్వామి కళ్ళు ముయ్యలేవు. నీ పాపాలు ముందు చెప్పరా?"

జయ యెర్రగాచూసి యెత్తిత్తి అడుగులు వేసి తమ్ముడి దగ్గరకొచ్చాడు.

"ఒరే తమ్ముడా-నిజం చెప్పరా!"

"అడుగు"

"అమ్మపోతే నా పెళ్ళాన్నిక్కడెందు కుంచావురా?"

"నేను చెప్తాను" అంటూకన్నమ్మముందు కొచ్చింది.

"నువ్వు మద్దినలెగే...." అంటే

"కట్టుబాటు విశ్వాసం వున్న మనిషి యేపు అలాచూస్తే యెవరికినష్టం?" అంది కన్నమ్మ.

"నష్టపోయినోడ్ని నేనా? ఈడినించే నా బుర్రపాడైపోయి సాధువుల్లో చేరిపోలేదా?"

"చేతకాక చేరిపోయావు చేతనైంది చేసి చూపించాడు మరిది"

"నిప్పు ఆడిమాట ఆడతన్నావే. నాయింట్లో యేల వున్నావో నీకు తెలియదా?"

"నీ మర్యాదుంచడానికే వున్నాను"

"నా మర్యాదా? ఛీ! యేం బతుకేసీవీ" అంటూ చప్పున మొలలో దాచిన కత్తితీసి కన్నమ్మ గుండెలో మూడుపోట్లు పొడిచాడు. ✱